# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు పత్రిక

సంపుటి :01 సంచిక :43 శనివారం 08-11-2025 పేజీలు:4 వెల:2/-



క్రైం కౌంటర్ NEWS

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జ్ లు
- నియోజక వర్గ ఇన్చార్జ్ లు

Contact No: 98497 07349




# 'కాలేజీల బంద్' లేనట్లే..

తెలంగాణలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో జరిగిన చర్చలు సఫలమయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్టు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. ప్రభుత్వం తక్షణమే రూ.600 కోట్లు.. త్వరలో మరో రూ.300 కోట్లు చెల్లించేందుకు అంగీకరించింది. గతంలోనూ రూ.300 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 3వ తేదీ నుంచి బంద్‌లో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ కళాశాలలు చర్చలు ఫలవంతంగా ముగియడంతో తిరిగి యథావిధిగా ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని రోజులుగా కొనసాగిన ఉన్నత విద్యాసంస్థల బంద్ సమస్యకు తెరపడింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య జరిపిన సుదీర్ఘ చర్చలు విజయవంతమయ్యాయి. ఈ చర్చల అనంతరం.. శనివారం నుంచి రాష్ట్రంలోని విద్యాసంస్థలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. కాలేజీల యాజమాన్యాలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక హామీ ఇచ్చారు. ప్రభుత్వం మొత్తం రూ. 900 కోట్ల బకాయిలను విడుదల చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. ఇందులో భాగంగా.. వచ్చే మూడు రోజుల్లో రూ. 600 కోట్లను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. ఈ హామీతో కాలేజీల యాజమాన్యాలు శాంతించి, బంద్‌ను ఉపసంహరించుకోవడానికి అంగీకరించాయి. ఆ తర్వాత మరో రూ.300 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అంతక ముందే రూ.300 కోట్ల వరకు బకాయిలు విడుదల చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అనేది తెలంగాణలో విద్యార్థులకు, విద్యాసంస్థలకు మధ్య ఒక కీలక అంశంగా మారింది. ఈ పథకాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలో పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రారంభించారు. ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఈ పథకాన్ని క్రమం తప్పకుండా కొనసాగించారు. ఎంతో మంది పేద విద్యార్థులు ఈ రీయింబర్స్ మెంట్ ఎంతగానో ఉపయోగపడింది. ఈ పథకం తర్వాతనే బీటెక్ చేసే వారి సంఖ్య పెరిగిపోయింది. ఇక తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించినా.. బిల్లుల చెల్లింపులో తీవ్ర ఆలస్యం జరిగేది. రాజకీయ ఒత్తిడి కారణంగా, ఆ సమయంలో కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పడానికి భయపడేవి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. యాజమాన్యాలు బకాయిల చెల్లింపుపై గట్టి వైఖరిని తీసుకుని.. బంద్‌ను ప్రకటించాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించడం ఉపశమనం కలిగించే అంశంగా చెప్పుకోవచ్చు.

# పేరుకు ఆర్ఎంపీ.. చేసే పనులు ఇవా..!




ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలంలో ఆర్ఎంపీ (%=వీూ%) ఒకరు యువతిపై లైంగిక వేధింపులు, బ్లాక్ మెయిల్ పాల్పడటం కలకలం రేపింది. ఎన్కూరు గ్రామంలో పనిచేస్తున్న ఆ ఆర్ఎంపీ, పరిచయం ఏర్పర్చుకుని సన్నిహిత ఫోటోలు తీసుకున్నాడు. ఆ ఫోటోలను అడ్డం పెట్టుకుని పెళ్లి చేసుకోవాలని లేదా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరిస్తున్నాడు. వేధింపులు తట్టుకోలేక రేలకాయలపల్లి యువతి కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై గోపి ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. ఖమ్మం జిల్లా పరిధిలోని కారేపల్లి మండలం లో లైంగిక వేధింపులు, బ్లాక్ మెయిల్ కేసు ఒకటి వెలుగులోకి వచ్చింది. రేలకాయలపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి, ఎన్కూరు గ్రామానికి చెందిన ఒక ఆర్ఎంపీ (రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్) పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాలు, యువతి ఫిర్యాదు ప్రకారం.. నిందితుడైన ఆర్ఎంపీ కొంతకాలంగా ఎన్కూరు గ్రామంలోనే తన వృత్తిని నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే.. బాధితురాలైన యువతితో అతనికి పరిచయం ఏర్పడింది. వృత్తిపరమైన పరిచయాన్ని అడ్డుపెట్టుకుని, ఆ ఆర్ఎంపీ యువతితో సన్నిహితంగా ఉంటూ అభ్యంతరకరమైన ఫోటోలు, వీడియోలు తీసుకున్నట్లు తెలుస్తోంది. యువతి అతన్ని నమ్మడమే ఈ దురాఘతానికి కారణమైంది. ఆ ఫోటోలను అడ్డం పెట్టుకుని, ఆ ఆర్ఎంపీ కొంతకాలంగా ఆ యువతిని పెళ్లి చేసుకోవాలని తీవ్రంగా బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. ఆమె నిరాకరించినట్లయితే.. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఆర్ఎంపీ వేధింపులు హద్దు మీరడంతో.. ఆ వేధింపులను తట్టుకోలేకపోయిన బాధితురాలు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వక ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన కారేపల్లి ఎస్సై గోపి ఆధ్వర్యంలో కేసు నమోదు చేశారు. నిందితుడిపై లైంగిక వేధింపులు, బ్లాక్ మెయిల్ , ఐటీ చట్టాల కింద కూడా కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఈ ఘటనతో రేలకాయలపల్లి, ఎన్కూరు గ్రామాల్లోని ప్రజలు.. ముఖ్యంగా యువతులు, మహిళలు తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్య వృత్తిలో ఉండ ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన ఆర్ఎంపీపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఎస్సై గోపి బృందం ఇప్పటికే నిందితుడిని అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. సైబర్ నేరాలు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో.. అపరిచితులతో సన్నిహితంగా ఉండే ముందు యువతులు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది. ఇలాంటి బ్లాక్ మెయిల్ ఉదంతాలు జరిగినప్పుడు.. భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పోలీసులు, మహిళా సంఘాల నాయకులు యువతులకు సూచిస్తున్నారు. ఈ కేసులో ఆర్ఎంపీపై కఠిన చర్యలు తీసుకుంటేనే.. ఇతరులు ఇలాంటి నేరాలకు పాల్పడకుండా ఉంటారని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# హైటెక్ సిటీ VS సిలికాన్ సిటీ..



బెంగళూరు, హైదరాబాద్ మధ్య తేడాలు, పోలికలు సర్వసాధారణమే. దేశంలో, మరీ ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో టాప్ నగరాలైన ఈ రెండింటి మధ్య సోషల్ మీడియాలో నెటిజన్లు తరచూ చర్చలు జరుపుతూనే ఉంటారు. అయితే ఇప్పుడు వారి దృష్టి రెండు నగరాల ఔటర్ రింగ్ రోడ్లపై పడింది. ఈ క్రమంలోనే ఓ నెటిజన్.. బెంగళూరు ఓఆర్ఆర్, హైదరాబాద్ ఓఆర్ఆర్‌ల మధ్య తేడాలను వివరిస్తూ పెట్టిన పోస్ట్ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దేశంలో సిలికాన్ వ్యాలీ సిటీగా బెంగళూరు.. ఐటీ రాజధానిగా హైదరాబాద్.. దేనికదే చాలా ప్రత్యేకం. ఇక ఐటీ విషయంలో రెండు నగరాలు పోటాపోటీగా ఉంటాయి. గతంలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఇక రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు.. పలు అంశాలపై నువ్వా నేనా అన్నట్లు మాటల యుద్ధాలు సాగించేవి. అయితే రెండు నగరాల్లో ఉండే వారు కూడా.. అక్కడ, ఇక్కడ పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు, ట్రాఫిక్ గురించి.. సోషల్ మీడియా వేదికగా తరచూ చర్చ జరుపుతూనే ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్, బెంగళూరు నగరాల మధ్య సరికొత్త చర్చ నడుస్తోంది. భారతదేశంలోని ప్రధాన ఐటీ కేంద్రాలైన హైదరాబాద్, బెంగళూరు మధ్య ఇప్పుడు సోషల్ మీడియాలో ఔటర్ రింగ్ రోడ్ల పోలికపై పెద్ద చర్చ నడుస్తోంది. ఒక ఎక్స్ యూజర్ చేసిన పోస్ట్‌లో.. బెంగళూరులో ఉన్న దారుణమైన ట్రాఫిక్, రోడ్ల సమస్యలను ప్రస్తావిస్తూ.. హైదరాబాద్ ఓఆర్ఆర్ ఎంత మెరుగ్గా ఉందో

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన...



జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి తోటపల్లి శ్రీను ఈరోజు మరణించడం జరిగింది. మృతి విషయం తెలుసుకున్న జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ %à%విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని భార్య అరుణ కు 3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ చైర్మన్ కొమ్ముగోని రవి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బాల మైసయ్య,నాయకులుగుమ్మకొండ భీమా భూపాల్, ముక్తాల బాల్ జంగయ్య,పెరుమాళ్ళ శ్రీశైలం, తోటపల్లి కృష్ణ, దార పాండు,దొక్కా బాలస్వామి, గుమ్మకొండ ప్రభాకర్, మొక్తాల చిన్న యాదయ్య, మొక్తాల పవన్, తోటపల్లి నర్సింహా, తదితరులు పాల్గొన్నారు

# 150 పూర్తి వందేమాతరం గేతాన్ని ఆలపించిన...



జిల్లా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ నందు 150 పూర్తి వందేమాతరం గీతాన్ని ఆలపించిన...

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా: - నాగర్ కర్నూల్ జిల్లా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ నందు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ అధ్వర్యంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు గాను కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా పోలీస్ ఆఫీసర్స్ చే వందేమాతరం గీతాన్ని పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్ ఎస్బిఐ కనకయ్య డిసిఆర్బిసిఐ ఉపేందర్ రావు నాగర్కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి ఆర్ఐ జగన్ నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్ ఆర్ఎస్ఐలు గౌస్ పాషా శివాజీ లతోపాటు దాదాపుగా 200 మంది పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగిందిహా

# హత్యాయత్నం చేసి..



నేరస్తులపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు...

కల్వకుర్తి సిఐ నాగార్జున

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - శుక్రవారం తేదీ.05.11.2025 సంజాపూర్ గ్రామానికి చెందిన గుర్రపు జంగయ్య అతని భార్య అలివేలు మరియు కొడుకు పరమేష్ లను చంపాలని ఉద్దేశ్యంతో దాడి చేసిన ఆరు మంది నేరస్థులలో శుక్రవారం ఐదు మంది 1.దొడ్డ శివ , గ్రామము చెరుకూరు, వెల్దండ మండలం, 2.దొడ్డ ప్రశాంత్ ,గ్రామము చెరుకూరు, వెల్దండ మండలం, 3. గంగాపురం రామకృష్ణ, వెల్దండ గ్రామం, 4. సుభాష్, వెల్దండ గ్రామం మరియు 5. గుండ్ల నరేశ్ వెల్దండ గ్రామం, అను వారిని కల్వకుర్తి సి. ఐ జి.నాగార్జున పట్టుకొని రిమాండ్ కి పంపడం జరిగింది మరియు వారి నుండి 2 బైకులు, 5 సెల్.ఫోన్స్ , కొట్టడానికి ఉపయోగించిన కర్రలు , గొడ్డలి పార ను సీజ్ చేయడం జరిగింది.మరియు గుండ్లపల్లి వెంకటేష్ అను అతను పరారీలో ఉన్నాడు ఒక ప్రకటనలో కల్వకుర్తి సిఐ నాగార్జున తెలిపారు.

## హైటెక్ సిటీ VS సిలికాన్ సిటీ..



ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్, బెంగళూరు నగరాల మధ్య సరికొత్త చర్చ నడుస్తోంది. భారతదేశంలోని ప్రధాన ఐటీ కేంద్రాలైన హైదరాబాద్, బెంగళూరు మధ్య ఇప్పుడు సోషల్ మీడియాలో ఔటర్ రింగ్ రోడ్ల పోలికపై పెద్ద చర్చ నడుస్తోంది. ఒక ఎక్స్ యూజర్ చేసిన పోస్ట్‌లో.. బెంగళూరులో ఉన్న దారుణమైన ట్రాఫిక్, రోడ్ల సమస్యలను ప్రస్తావిస్తూ.. హైదరాబాద్ ఓఆర్ఆర్ ఎంత మెరుగ్గా ఉందో చూపించడంతో ఈ చర్చ ప్రారంభమైంది. హైదరాబాద్ ఓఆర్ఆర్.. 8 లేన్లు, గుంతలు లేని రోడ్లు, స్పష్టమైన లేన్ మార్కింగ్‌లు, అత్యుత్తమ నిర్వహణ కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. అదే సమయంలో బెంగళూరు ఓఆర్ఆర్ గురించి ప్రస్తావిస్తూ.. సరైన లేన్ మార్కింగ్‌లు లేకపోవడం, గుంతలతో కూడిన రోడ్లు, రోడ్ల ఉపరితలాలు సరిగా లేకపోవడం, అపరిశుభ్రత వంటి సమస్యలు ఉన్నాయని చెప్పడం గమనార్హం. ఇక ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. చాలా మంది నెటిజన్లు హైదరాబాద్ ఓఆర్ఆర్‌ను దేశంలోనే 'బెస్ట్ ప్లాన్డ్ ఎక్స్‌ప్రెస్ వే'గా ప్రశంసలు గుప్పిస్తున్నారు. బెంగళూరు అధికారులు త్వరగా సమస్యను పరిష్కరించి 'సిలికాన్ సిటీ'కి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్ గురించి.. గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతున్న వేళ.. ఈ పోస్ట్ మరింత అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఈ క్రమంలోనే ఒక ఎక్స్ యూజర్ పోస్ట్ చేసిన ఫోటోలు, పోలిక ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఇక బెంగళూరులో ఉన్న పరిస్థితులపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన ఆ నెటిజన్.. తాను బెంగళూరు నగరాన్ని ద్వేషించడం లేదని స్పష్టం చేశారు. కానీ తమ బెంగళూరు నగరంలో ఉన్న అత్యంత దారుణమైన మౌలిక సదుపాయాల గురించి.. ఆ రోడ్లపై ప్రయాణించి ప్రజలు ఎంత అలసిపోతున్నారో మాత్రమే చెబుతున్నానని పేర్కొన్నారు. 'గ్రేటర్ బెంగళూరు అథారిటీ' త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి 'సిలికాన్ సిటీ'కి న్యాయం చేస్తుందని ఆశిస్తున్నానంటూ ఆ యూజర్ పేర్కొన్నారు.

## మరో ఇంటర్నేషనల్ స్టేడియం..



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. దీనిని లార్డ్స్, సిడ్నీ వంటి దిగ్గజ స్టేడియాలకు ధీటుగా రెండు సంవత్సరాలలో తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. రవాణా సౌలభ్యం ఉన్న రంగారెడ్డి జిల్లా కందుకూరులో ఈ స్టేడియం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఒక్కటే అంతర్జాతీయ మ్యాచ్‌లకు వేదికగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని క్రీడాభిమానులకు.. ముఖ్యంగా క్రికెట్ ప్రియులకు ఒక అద్భుతమైన శుభవార్త. హైదరాబాద్ మహానగరం త్వరలో తన రెండో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని సొంతం చేసుకోబోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ 'ఫ్యూచర్ సిటీ'లో ప్రపంచ స్థాయి క్రికెట్ స్టేడియం ఏర్పాటుపై కీలక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఈ కొత్త స్టేడియం కేవలం మ్యాచ్‌లు నిర్వహించడానికి మాత్రమే కాకుండా, చారిత్రక క్రీడా వేదికలైన లార్డ్స్ (%హాశీతీs%'%o%), సిడ్నీ, మెల్‌బోర్న్ వంటి దిగ్గజ స్టేడియాల తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకోవాలని అధికారులకు ఆదేశించినట్లు తెలుస్తోంది. రాబోయే రెండు సంవత్సరాలలో ఈ స్టేడియాన్ని పూర్తి చేసి, అద్భుతంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. రవాణా సౌకర్యాలు, అనుసంధానం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని.. రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు ప్రాంతంలో ఈ కొత్త స్టేడియాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, సౌకర్యాల గురించి అధ్యయనం చేయడానికి.. మాజీ క్రికెటర్లతో కూడిన ఒక బృందం త్వరలో విదేశాలకు వెళ్లనున్నట్లు సమాచారం. హైదరాబాద్‌ను క్రీడా రాజధానిగా మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ ఆలోచనకు ఈ కొత్త స్టేడియం ఒక చిహ్నంగా నిలవనుంది. ప్రస్తుతం తెలంగాణలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు వేదికగా.. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఉంది. ఉప్పల్‌లో ఉన్న ఈ స్టేడియం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధీనంలో నిర్వహణ సాగుతోంది. సుమారు 39,200 నుంచి 55 వేల వరకు ప్రేక్షకులకు ఆతిథ్యం ఇచ్చే సామర్థ్యం దీనికి ఉంది. అంతర్జాతీయ మ్యాచ్‌లు, ఐపీఎల్ మ్యాచ్‌లను ఇక్కడ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ లో లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియం కూడా ఒకప్పుడు అంతర్జాతీయ మ్యాచ్‌లకు ప్రధాన వేదికగా ఉండేది. ప్రస్తుతం ఇది మీటింగ్ లకు, ఇతర కార్యక్రమాలను వేదిగా మారింది. ఇక దేశవాళీ మ్యాచ్‌లు, ప్రాక్టీస్ సెషన్స్ కోసం వినియోగించే చారిత్రక మైదానం సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్. దీనిలో లోకల్ ఆటగాళ్లు ఆడుకోవడానికి అనువైన మైదానంగా చెప్పుకోవచ్చు. కొత్త స్టేడియం రాకతో తెలంగాణకు రెండో అంతర్జాతీయ క్రికెట్ వేదిక లభించినట్టవుతుంది.

## శబరిమలకు 60 స్పెషల్ ట్రైన్స్..

భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో కేరళ రాష్ట్రంలో శబరిమల ఒకటి. అయ్యప్ప స్వామి కొలువై ఉన్న శబరిమలకు దేశవిదేశాల నుంచి భక్తులు వస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు శబరిమలకు వెళ్తుంటారు. ముఖ్యంగా అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే వార్షిక మండల పూజ, మకర విలుక్కు పండుగ సమయంలో భక్తుల రద్దీ బాగా ఎక్కువగా ఉంటుంది. నవంబర్, డిసెంబర్, జనవరి మాసాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది భక్తులు శబరిమల వెళ్తారు. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా భారీ సంఖ్యలో ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. దాదాపు రెండున్నర నెలల పాటు కొనసాగే ఈ ప్రత్యేక సేవలు..



యాత్రికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనున్నాయి. శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైళ్లు ప్రకటించింది. నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో 60 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల నుంచి కొల్లం వరకు ఈ రైళ్లు అందుబాటులో ఉన్నాయి. భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. ప్రత్యేక రైళ్ల వివరాలు ఇవే.. భక్తుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే 60 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్లు నవంబర్, డిసెంబర్, జనవరిలోని పలు తేదీల్లో సర్వీసులు అందించనున్నాయి. చర్లపల్లి - కొల్లం-చర్లపల్లి (07107/07108) ఈ స్పెషల్ ట్రైన్లు పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంట మీదుగా మొత్తంగా 20 సర్వీసులు అందించనున్నాయి. 07107 రైలు.. నవంబర్ 17, 24.. డిసెంబర్ 1, 8, 15, 22, 29.. జనవరి 5, 12, 19 తేదీల్లో చర్లపల్లిలో మధ్యాహ్నం 12గంటలకు బయల్దేరుతుంది. మరుసటి రోజు రాత్రి 10గంటలకు కొల్లం చేరుకుంటుంది. ఇక, 07108 రైలు.. నవంబర్ 19, 26 తేదీల్లో, డిసెంబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో, జనవరి 7, 14, 21 తేదీల్లో తెల్లవారుజామున 2.30 గంటలకు కొల్లంలో బయల్దేరి.. మరుసటి రోజు ఉదయం 10.30గంటలకు చర్లపల్లికి వస్తుంది. మధ్యలో ఈ రైలు పలు స్టేషన్లలో ఆగుతుంది. ఆ వివరాలు రైల్వే చార్ట్‌లో చూసి తెలుసుకోవచ్చు. ఈ రైళ్లు విజయవాడ, గూడూరు, రేణిగుంట మీదుగా 20 సర్వీసులు అందిస్తాయి. 07105 రైలు.. నవంబర్ 16, 23, 30, డిసెంబర్ 7, 14, 21, 28, జనవరి 4, 11, 18 తేదీల్లో మధ్యాహ్నం 3 గంటలకు నర్సాపూర్ స్టేషన్ నుంచి బయల్దేరుతుంది. మరుసటి రోజు రాత్రి 10 గంటలకు కొల్లం చేరుకుంటుంది. ఇక, 07106 రైలు నవంబర్‌లో 18, 25 తేదీల్లో, డిసెంబర్ 2, 16, 23, 30 తేదీల్లో, జనవరి 6, 13, 20 తేదీల్లో తెల్లవారుజామున 2.30 గంటలకు కొల్లంలో బయల్దేరుతుంది. మరుసటిరోజు ఉదయం 7 గంటలకు నర్సాపూర్ వస్తుంది. ఈ రైళ్లు గూడూరు, రేణిగుంట మీదుగా మొత్తం 10 సర్వీసులు అందిస్తాయి. 07101 రైలు నవంబర్‌లో 14, 21, 28 తేదీల్లో, డిసెంబర్ 26, జనవరి 2 తేదీల్లో సాయంత్రం 4.30 గంటలకు మచిలీపట్నం నుంచి బయల్దేరుతుంది. ఆ మరుసటి రోజు రాత్రి 10 గంటలకు కొల్లం చేరుకుంటుంది. మరోవైపు, 07102 నంబరు రైలు నవంబర్‌లో 16, 23, 30 తేదీల్లో, డిసెంబర్‌లో 28, జనవరి 4 తేదీల్లో కొల్లంలో తెల్లవారు జామును 2.30 గంటలకు బయల్దేరుతుంది. మరుసటి రోజు ఉదయం 8 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు.. గుంటూరు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా 10 సర్వీసులు అందిస్తాయి. 07103 నంబరు రైలు.. డిసెంబర్‌లో 5, 12, 19 తేదీల్లో, జనవరిలో 9, 16 తేదీల్లో (శుక్రవారం) ఉదయం 10గంటలకు మచిలీపట్నంలో బయల్దేరుతుంది. మరుసటి రోజు రాత్రి 10 గంటలకు కొల్లం చేరుతుంది. ఇక, 07104 నంబరు రైలు.. డిసెంబర్‌లో 7, 14, 21 తేదీల్లో, జనవరిలో 11, 18 తేదీల్లో తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లంలో బయల్దేరుతుంది. ఆ మరుసటి రోజు మధ్యాహ్నం 12.30గంటలకు మచిలీపట్నం వస్తుంది. అయితే టికెట్ బుకింగ్ వివరాలు, రైలు సమయాలు వంటి పూర్తి సమాచారం కోసం రైల్వే వెబ్‌సైట్‌ను లేదా రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను సంప్రదించాలి.

## కోతుల బెడదతో ఉక్కిరిబిక్కిరి..



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం గుడుగుంట్లపాలెం గ్రామంలో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలు, ఇళ్లపై దాడులు పెరగడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న రాపోలు నరసయ్య వినూత్న మార్గం ఎంచుకున్నారు. కోతులను భయపెట్టేందుకు ఎలుగుబంటి వేషం వేసుకుని ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో తిరుగుతున్నారు. ఆయన ఈ ప్రయత్నంతో గ్రామంలో కోతుల రాక తగ్గిందని స్థానికులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక గ్రామాల్లో కోతుల బెడద తీవ్రమైన సమస్యగా మారింది. ముఖ్యంగా పంటలు, ఇళ్లపై కోతుల దాడులు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే.. సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, గుడుగుంట్లపాలెం గ్రామం ఈ సమస్యను ఎదుర్కోవడానికి వినూత్నమైన, ఆచరణాత్మకమైన మార్గాన్ని ఎంచుకుని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. గుడుగుంట్లపాలెం గ్రామంలో కోతుల బెడద మరీ ఎక్కువ అవ్వడంతో.. గ్రామస్తులు దీనికి శాశ్వత పరిష్కారం కోసం ఆలోచించారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ఆ ఊరి వ్యక్తి రాపోలు నరసయ్య ఒక సాహసోపేతమైన ఉపాయాన్ని ముందుకు తెచ్చారు. నరసయ్య ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలుగుబంటి వేషధారణ వేసుకుని గ్రామంలో తిరుగుతుంటారు. కోతులు ఎలుగుబంటి వేషాన్ని చూసి భయపడి, గ్రామంలోకి రావడం క్రమంగా మానుకున్నాయి. నరసయ్య నిరంతర కృషి ఫలితంగా గ్రామంలో కోతుల రాక గణనీయంగా తగ్గిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గుడుగుంట్లపాలెం గ్రామంలో నరసయ్య ఎలుగుబంటి వేషం వేయడం ద్వారా కోతుల బెడద తగ్గిన విషయం తెలిసి.. జిల్లాలోని ఇతర గ్రామాల ప్రజలు కూడా ఇలాంటి వినూత్న ఆలోచనలు చేయడానికి ముందుకు వస్తున్నారు. కొన్ని గ్రామాలు కోతులను భయపెట్టడానికి.. వాటిని అడవుల వైపు మళ్లించడానికి కొన్ని రకాల కుక్కలను పెంచే ఆలోచన చేస్తున్నారు. కుక్కలు కోతులను వెంబడించడం ద్వారా అవి మళ్లీ గ్రామంలోకి రాకుండా నివారించవచ్చని భావిస్తున్నారు. మరికొన్ని ప్రాంతాలలో.. కోతులకు భయం కలిగించే లంగూర్ (నల్ల ముఖం గల కోతి) బొమ్మలను లేదా కటౌట్లను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నారు. కోతులు సహజంగా లంగూర్‌లను చూసి భయపడతాయి కాబట్టి.. ఇది కొంతవరకు పనిచేయవచ్చని అనుకుంటున్నారు. వినూత్న ప్రయత్నాలు కేవలం తాత్కాలికంగా మాత్రమే పనిచేస్తాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. పంటలు, ఆస్తుల నష్టాన్ని వారించడానికి, ప్రజల భద్రత దృష్ట్యా.. ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కోతులను సమీప అటవీ ప్రాంతాలకు తరలించడం లేదా నిర్దిష్ట పద్ధతుల్లో వాటి సంఖ్యను నియంత్రించడం వంటి శాస్త్రీయ పరిష్కారాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నారు.

## ఆ వెంటనే ఊహకు అందని దారుణం..!



పెళ్లై, పిల్లలున్నా సరే కొందరు వివాహితలు వేరే వారిని ప్రేమించడం, దానికోసం ఎంతకైనా తెగించడం చూస్తున్నాం. తాజాగా ఖమ్మంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. భార్య ప్రేమించిన వ్యక్తితో ఆమెకు పెళ్లి చేసిన భర్త.. ఆ తర్వాత దారుణ నిర్ణయం తీసుకున్నాడు. ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గొప్ప మనసుతో భార్యకు పెళ్లి చేసినా, తన ముగ్గురు పిల్లల భవిష్యత్తును మరిచిపోయి ఈ నిర్ణయం తీసుకోవడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. సమాజంలో గత కొంత కాలంగా.. పెళ్లై, బిడ్డలున్న వారు సైతం.. మరో వ్యక్తిని ప్రేమిస్తున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి. ప్రియుడితో కలిసి ఉండటం కోసం కొందరు వివాహితలు భర్త, పిల్లలను చంపడానికి కూడా వెనకాడటం లేదు. ఇటీవల దేశవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. మేఘాలయ హనీమూన్ ఘటన తర్వాత.. భార్య వేరే వ్యక్తిని ప్రేమించిందని తెలిశాక. భర్తే దగ్గరుండి భార్యకు ఆమె ప్రియుడితో వివాహం చేసిన సంఘటనలు కూడా బయటకొచ్చాయి. తాజాగా ఖమ్మంలో ఇదే తరహా సంఘటన వెలుగు చూసింది. భార్య మరో వ్యక్తిని ప్రేమించింది అని తెలుసుకున్న భర్త.. వారిద్దరికి వివాహం చేశాడు. ఆ తర్వాత అతడు చేసిన పని వల్ల తీవ్ర విషాదం నెలకొంది. అసలేం జరిగిందంటే.. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి.. దగ్గరుండి మరీ భార్యకు ఆమె ప్రేమించిన వాడితో వివాహం చేశాడు. అంత వరకు బాగానే ఉంది. మరి ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ.. ఆ వ్యక్తి.. ఇంటికెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని.. కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణానికి చెందిన షేక్ గౌస్ అనే వ్యక్తికి ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరగ్గా, ముగ్గురు సంతానం ఉన్నారు. కుటుంబ పోషణ కోసం అతడు సత్తుపల్లి పట్టణం దగ్గరలోని ఓ గ్రామానికి వెళ్లి ఆటో నడిపేవాడు. అలా వచ్చిన డబ్బులతో భార్యాబిడ్డలను పోషించేవాడు. ఇదిలా ఉండగా గౌస్ భార్యకు అతడి స్నేహితుడితో పరిచయం ఏర్పడి అది కాస్త ప్రేమకు దారి తీసింది. కొన్నాళ్ల తర్వాత గౌస్‌కు తన భార్య ప్రేమ విషయం తెలిసింది. దీంతో అతడు సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన భార్యకు, ఆమె ప్రేమించిన వ్యక్తికి పెళ్లి చేయాలని భావించాడు. ఈ విషయం భార్యకు చెప్పాడు. ఆమె కూడా అంగీకరించింది. దీంతో కొన్ని రోజుల క్రితమే భార్యకు, ఆమె ప్రియుడికి దగ్గరుండి మరీ పెళ్లి చేయించాడు గౌస్. ఆ తర్వాత అతడు సత్తుపల్లిలోని తన ఇంటికి వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి మరో వ్యక్తిని వివాహం చేసుకోవటం.. తండ్రి ఆత్మహత్యకు పాల్పడటంతో పాపం ముగ్గురు చిన్నారులు అనాథలుగా మారారు. గొప్ప మనసుతో భార్యకు ఆమె ప్రియుడితో పెళ్లి చేసిన గౌస్.. తన బిడ్డల గురించి మాత్రం ఆలోచించలేకపోయాడు. అతడు తీసుకున్న నిర్ణయం వల్ల పాపం అభం శుభం తెలియని పిల్లలు అనాథలుగా మిగిలారు. బిడ్డల కోసమైనా గౌస్ బతికుండాల్సింది అంటున్నారు గ్రామస్తులు. అయితే కుటుంబ కలహాల వల్లే గౌస్ ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. గౌస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారు.

## రూ.15,600 కోట్లతో 78 యంగ్ ఇండియా గురుకులాలు




తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని విద్యార్థులందరికీ అత్యుత్తమ విద్యను ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 78 యంగ్ ఇండియా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయనుంది. ఒక్కో స్కూల్‌కు రూ.200 కోట్ల చొప్పున మొత్తం 78 పాఠశాలలకు 1500 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసేందుకు సిద్ధం అయ్యింది. ఈ నిర్ణయానికి తాజాగా కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థలో సమూల మార్పుల చేసేందుకు రెడీ అయ్యింది. ఇందుకోసం పలు కీలక సంస్కరణలు అమలు చేస్తోంది. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధమయిన ప్రభుత్వం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా తాజాగా తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 78 యంగ్ ఇండియా గురుకులాలు ఏర్పాటు చ్టేసేందుకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ సర్కార్.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 78 చోట్ల యంగ్ ఇండియా గురుకుల కాంప్లెక్సులు నిర్మించాలని నిర్ణయించుకుంది. దీనిలో భాగంగా ఒక్కో కాంప్లెక్సుకు రూ.200 కోట్లు చొప్పున మొత్తం రూ.15,600 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ ప్రతిపాదనలకు తాజాగా తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. దీంతో పాటు గురువారం నాటి కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీని కోసం భారీ స్థాయిలో నిధులు ఖర్చు చేసేందుకు సిద్ధం అవుతోంది. దీనిలో భాగంగానే 78 యంగ్ ఇండియా గురుకులాల్లో ఒక్కో కాంప్లెక్సుకు రూ.200 కోట్ల చొప్పున మొత్తం రూ.15,600 కోట్లు కేటాయించనుంది. ఆర్థికశాఖ ఇప్పటికే యంగ్ ఇండియా గురకుల కాంప్లెక్స్ నిర్మాణాలకు అవసరమైన పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ఈ ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం ద్వారా

# రూ.15,600 కోట్లతో 78 యంగ్ ఇండియా గురుకులాలు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించారు. గురువారం నాటి కేబినెట్ భేటీలో దీన్ని ఆమోదించారు. ఇదిలా ఉండగా వచ్చే విద్యాసంవత్సరం నుంచి అనగా 2025-26 విద్యా సంవత్సరం నాటికి 100 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలనే నిర్ణయానికి కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. పోయిన సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 250 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించగా.. ఈ విద్యా సంవత్సరంలో మరో 210 పాఠశాలలకు విస్తరించారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పూర్వ ప్రాథమిక పాఠశాలల సంఖ్య 460కి చేరుకుంది. వీటికి అదనంగా పీఎంశ్రీ కింద మరో 112 పాఠశాలలు కూడా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నిర్ణయం వల్ల విద్యార్థుల బాల్యదశ విద్యకు బలమైన పునాదులు పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పాఠశాలల వల్ల.. ప్రస్తుతం రాష్ట్రంలో పూర్వ ప్రాథమిక, ప్రాథమిక తరగతుల్లో.. విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరిగిందంటున్నారు అధికారులు. అందుకే ప్రభుత్వం మరిన్ని పాఠశాలల్లో వీటిని ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతుంది.

# రూ.4 లక్షలు భరణం సరిపోవడం లేదు..



టీమిండియా వెటరన్ పేసర్ మహమ్మద్ షమీ పేరు మరోసారి చర్చనీయాంశంగా మారింది. అతడి భార్య జహాన్ మరోసారి కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం షమీ భరణం కింద రూ.4 లక్షలు చెల్లిస్తున్నాడు. అయితే ఆ మొత్తం సరిపోవడం లేదని షమీ మాజీ భార్య కోర్టును ఆశ్రయించారు. దీనిపై సమాధానం చెప్పాలని మహమ్మద్ షమీ.. బెంగాల్ ప్రభుత్వాన్ని భారత సర్వోన్నత న్యాయస్థానం కోరింది. టీమిండియా వెటరన్ పేసర్ మహమ్మద్ షమీ నుంచి తనకు భరణం పెంచాలని ఆయన మాజీ భార్య హసిన్ జహాన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నెల నెలా తనకు భరణం, కుమార్తె సంరక్షణ కోసం అతడు చెల్లిస్తున్న రూ.4 లక్షలు సరిపోపోవడం లేదని ఆమె సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. హసిన్ జహాన్ పిటిషన్‌పై సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు.. మహమ్మద్ షమీ , బెంగాల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. నాకు నెలకు రూ.1.5 లక్షలు, మా కుమార్తె సంరక్షణ కోసం మహమ్మద్ షమీ రూ.2.5 లక్షలు చెల్లిస్తున్నాడు. కోల్ కతా హైకోర్టు తీర్పు మేరకు అతడు ఈ మొత్తం నెలనెలా అందిస్తున్నాడు. అయితే ఈ మొత్తం తమకు సరిపోవడం లేదని.. మహమ్మద్ షమీ మాజీ భార్య హసీన్ జహాన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హసీన్ జహాన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భారత సర్వోన్నత న్యాయస్థానం.. దీనిపై నాలుగు వారాల్లో స్పందించాలని మహమ్మద్ షమీ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ గడువు ముగిసిన తర్వాత కేసు విచారణకు రానుంది. కాగా మహమ్మద్ షమీ, హసీన్ జహాన్ 2014లో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. వీరికి 2015లో ఐరా జన్మించింది. అయితే ఆ తర్వాత మనస్పర్థలు రావడంతో వీరిద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ఇక 2018 సంవత్సరంలో జహాన్.. షమీపై గృహ హింస కేసు పెట్టారు. 2023లో జిల్లా సెషన్స్ కోర్టు.. భరణం కింద షమీ.. హసీన్‌కు నెలకు రూ.50 వేలు, ఐరాకు రూ.80 వేలు ఇవ్వాలని ఆదేశించింది. ఈ తీర్పును హసీన్. కోల్ కతా హైకోర్టులో సవాల్ చేశారు. దీంతో ఆ మొత్తాన్ని కోల్ కతా హైకోర్టు.. రూ.4 లక్షలకు పెంచింది. తాజాగా ఆ డబ్బులు సరిపోవడం లేదని.. హసీన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. కీలక వ్యాఖ్యలు చేసింది. 'నెలకు రూ.4లక్షలు అంటే పెద్ద అమౌంట్ కాదా?' అని ప్రశ్నించింది. ఈ మేరకు హసీన్ అభ్యర్థనపై స్పందన తెలియజేయాలని షమీ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణ డిసెంబర్‌కు వాయిదా వేసింది.

# అక్కడ ఏం ఎదురవ్వుతుందో నాకు బాగా తెలుసు'..

4

# డబ్ల్యూపీఎల్ రిటెన్షన్ లిస్ట్ వచ్చేసిందోచ్..



మహిళల ప్రీమియర్ లీగ్ 2026కి ముందు జరిగే మెగా వేలానికి ఫ్రాంచైజీలు సిద్ధమయ్యాయి. ఈ మేరకు తమ రిటెన్షన్ జాబితాను తాజాగా విడుదల చేశాయి. నవంబర్ 27న వేలం జరగనుండగా.. మొత్తం ఐదు ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు ఎవరో చెప్పేశాయి. కనిష్టంగా యూపీ వారియర్స్ కేవలం ఒక్కరినే రిటైన్ చేసుకుంది. ముంబై, ఢిల్లీ గరిష్టంగా ఐదుగురిని రిటైన్ చేసుకున్నాయి. అత్యధికంగా యూపీ ఫ్రాంచైజీ వద్ద రూ.14 కోట్లకుపైనే ఉంది. మహిళల ప్రీమియర్ లీగ్ ( డబ్ల్యూపీఎల్ ) నాలుగో సీజన్‌కు ముందు ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాను నవంబరు 6న (గురువారం) రిలీజ్ చేశాయి. మెగా వేలం నవంబర్ 27న జరగనుంది. ఈ నేపథ్యంలో అన్ని ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ లిస్ట్‌ను నిర్వహకులకు ఇచ్చేశాయి. ఇందులో కొన్ని ఫ్రాంచైజీలు ఆశ్చర్యకర నిర్ణయాలు తీసుకున్నాయి. ఒక్కో ఫ్రాంచైజీ గరిష్టంగా ఐదుగురిని రిటైన్ చేసుకునేందుకు అవకాశం ఉంది. ఒకే ప్లేయర్‌ను రిటైన్ చేసుకున్న యూపీ వారియర్స్ అత్యధికంగా రూ.14.5 కోట్ల పర్స్‌తో వేలంలోకి వెళ్లనుంది. డబ్ల్యూపీఎల్ రూల్స్ ప్రకారం.. ఒక్కో ఫ్రాంచైజీ గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవచ్చు. ఇందులో ముగ్గురు భారత క్రికెటర్లు, ఇద్దరు విదేశీ ప్లేయర్లు ఉండాలి. ఇక ఆటగాళ్లకు చెల్లించే మొత్తంపై కూడా ఐదు స్లాట్స్ ఉన్నాయి. రూ.3.5 కోట్లు, రూ.2.5 కోట్లు, రూ.1.75 కోట్లు, రూ.1 కోటి, రూ.50 లక్షలుగా నిర్ణయించారు. అంటే ఫ్రాంచైజీలు గరిష్ఠంగా ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే.. మొత్తం పర్స్‌లోని రూ.15 కోట్ల నుంచి రూ.9.25 కోట్లు వెచ్చిస్తాయి. రిటెన్షన్‌ల సంఖ్యను బట్టి ఆర్టీఎం ఉపయోగించుకోవచ్చు. ఐదుగురిని రిటైన్ చేసుకుంటే.. ఆర్టీఎంకు అవకాశం ఉండదు.
ఐదు ఫ్రాంచైజీలు రిటైన్ చేసుకున్న ఆటగాళ్లు ఎవరంటే..



లిరాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (4)..
స్మృతి మంధాన - రూ.3.5 కోట్లు
రిచా ఘోష్ - రూ.2.75 కోట్లు
ఎలిసా పెర్రీ - రూ.2 కోట్లు
శ్రేయాంకా పాటిల్ - రూ.60 లక్షలు
లిముంబై ఇండియన్స్ (5)..
నాట్‌స్కివర్ బ్రంట్ - రూ.3.5 కోట్లు
హర్మన్‌ప్రీత్ కౌర్ - రూ.2.5 కోట్లు
హేలీ మ్యాథ్యూస్ - రూ.1.75 కోట్లు
అమన్‌జ్యోత్ కౌర్ - రూ.కోటి
జి.కమిలిని - రూ.50 లక్షలు
లిఢిల్లీ క్యాపిటల్స్ (5)..
జెమీమా రోడ్రిగ్స్ - రూ.2.2 కోట్లు
షెఫాలీ వర్మ - రూ.2.2 కోట్లు
అన్నాబెల్ సదర్‌ల్యాండ్ - రూ.2.2 కోట్లు
మారిజాన్ కాప్ - రూ.2.2 కోట్లు
నికీ ప్రసాద్ - రూ.50 లక్షలు
లిగుజరాత్ జెయింట్స్ (2)
ఆష్లే గార్డనర్ - రూ.3.5 కోట్లు
బెత్ మూనీ - రూ.2.5 కోట్లు
లియూపీ వారియర్స్ (1)
శ్వేతా సెహ్రావత్ - రూ.50 లక్షలు
ఏ ఫ్రాంచైజీ వద్ద ఇంకా ఎంత ఉందంటే..
యూపీ వారియర్స్ - రూ.14.5
గుజరాత్ జెయింట్స్ - రూ.9 కోట్లు
ఆర్సీబీ - రూ.6.15 కోట్లు
ముంబై ఇండియన్స్ - రూ.5.75 కోట్లు
ఢిల్లీ క్యాపిటల్స్ - రూ.5.7 కోట్లు

# అఘోరాగా శివ తాండవం చేసిన బాలయ్య..




నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలో వస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 5న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ సింగిల్ ప్రోమో 'ది తాండవం' విడుదలైంది. ఈ ప్రోమోలో బాలయ్య అఘోరా పాత్రలో శివ తాండవం చేశారు. పూర్తి పాట నవంబర్ 14న విడుదల కానుంది. నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబోలో తెరకెక్కుతున్న నాలుగో సినిమా 'అఖండ 2: తాండవం'. ఇది బ్లాక్ బస్టర్ 'అఖండ' చిత్రానికి సీక్వెల్. ఈ పాన్ ఇండియా మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఫస్ట్ సింగిల్ ప్రోమోని రిలీజ్ చేశారు. 'అఖండ 2: తాండవం' సినిమాకి ఎస్. థమన్ సంగీతం సమకూరుస్తున్న సంగతి తెలిసిందే. తన మ్యూజిక్ తో అఖండని విజయ తీరాలకు చేర్చిన థమన్.. ఈసారి కూడా అద్భుతమైన సంగీతం సమకూర్చినట్లు ఫస్ట్ సాంగ్ ప్రోమోతో శాంపిల్ గా చూపించారు. 'ది తాండవం' పేరుతో వచ్చిన ఈ ప్రోమోలో అఘోరా పాత్రలో బాలయ్య శివ తాండవం చేశారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ ఆలపించారు. ఫుల్ సాంగ్ నవంబర్ 14న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# అక్కడ ఏం ఎదురవ్వుతుందో నాకు బాగా తెలుసు'..



భారత జట్టు వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించిన తర్వాత రోహిత్ శర్మ తొలిసారి మౌనం వీడాడు. టీమిండియా వన్డే కెప్టెన్‌గా హిట్ మ్యాన్‌ను తొలగించి, అతని స్థానంలో యువ ఆటగాడు శుభమన్ గిల్‌కు బీసీసీఐ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. 2027 ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని సెలెక్టర్లు తీసుకున్న నిర్ణయంపై రోహిత్ ప్రత్యక్షంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఆస్ట్రేలియాతో సిరీస్‌పై ఉత్సాహం వ్యక్తం చేస్తూ, అక్కడి క్రికెట్ వాతావరణాన్ని ఆస్వాదిస్తానని చెప్పాడు. వన్డే కెప్టెన్సీ నుంచి తొలగించిన తర్వాత హిట్ మ్యాన్ రోహిత్ శర్మ తొలిసారి తన మౌనాన్ని వీడాడు. వన్డే కెప్టెన్‌గా ముఖ్యంగా ఐసీసీ ఈవెంట్లలో రోహిత్ శర్మ ప్రపంచ రికార్డులు సృష్టించాడు. అయితే 2027 వన్డే వరల్డ్ కప్‌ని దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ తీసుకున్న సంచలన నిర్ణయంతో హిట్ మ్యాన్ తన కెప్టెన్సీని కోల్పోయాడు. వన్డే కెప్టెన్సీ నుంచి తొలగించిన తర్వాత తొలిసారి ప్రజల ముందుకు వచ్చిన రోహిత్ ఎమోషనల్ స్పీచ్ అందర్నీ ఆకట్టుకుంది. తాజాగా ముంబైలో జరిగిన సియట్ క్రికెట్ అవార్డ్స్ కార్యక్రమంలో మాట్లాడిన రోహిత్, ఆస్ట్రేలియాతో జరిగే సిరీస్‌పై ఉత్సాహం వ్యక్తం చేశాడు. 38 ఏళ్ల రోహిత్ శర్మ, 2008లో తొలిసారి ఆస్ట్రేలియా పర్యటన చేసినప్పటి నుంచి అక్కడ సక్సెస్ అయ్యాడు. ఈసారి కూడా అదే ఉత్సాహంతో ముందుకు వెళ్తున్నాడు. "నాకు ఆస్ట్రేలియాలో ఆడటం చాలా ఇష్టం. అక్కడి ప్రజలు క్రికెట్‌ను ఎంతగానో ప్రేమిస్తారు. అయితే, ఆస్ట్రేలియాలో ఆడటం ఎప్పుడూ సవాలే. ఎన్నిసార్లు అక్కడికి వెళ్లినా, ప్రతి సారి కొత్త అనుభవమే ఉంటుంది. ఇప్పుడు నాకు అక్కడ ఏం ఎదురవుతుందో బాగా తెలుసు. భారత జట్టు అంచనాలకు తగ్గట్టుగా ఆడి, విజయం సాధిస్తామని ఆశిస్తున్నాను" అని రోహిత్ శర్మ పేర్కొన్నాడు. మార్చిలో జరిగిన 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాను విజేతగా నిలిపిన రోహిత్, ఆ తర్వాత టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. వన్డే కెప్టెన్‌గా రోహిత్ కొనసాగుతాడు అనుకున్న సమయంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అందరికీ షాక్ ఇస్తూ శుభమన్ గిల్‌కు పగ్గాలు అప్పగించారు. ఇది రోహిత్ సక్సెస్ జర్నీకి ముగింపు పలికి.. భారత జట్టు కొత్త శకానికి అడుగుగా మారింది. "మూడు ఫార్మాట్లకు ముగ్గురు వేర్వేరు కెప్టెన్లు ఉండటం సాధ్యం కాదు. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా, ముఖ్యంగా 2027 వరల్డ్ కప్ దృష్టిలో ఉంచుకుని మేము ఈ నిర్ణయం తీసుకున్నాం. యువ కెప్టెన్‌కు సమయం ఇవ్వాల్సిన అవసరం ఉంది.వన్డే ఫార్మాట్ ఇప్పుడు తక్కువగా ఆడుతున్న నేపథ్యంలో, భవిష్యత్ ప్రణాళికల కోసం కొత్త నాయకుడికి ఎక్కువ సమయం ఇవ్వడం అవసరం. ఇది కేవలం సెలెక్టర్లకే కాదు, కోచ్‌కు కూడా ముగ్గురు వేర్వేరు కెప్టెన్లతో ప్రణాళికలు సిద్ధం చేయడం సులభం కాదు" అంటూ అజిత్ అగార్కర్ స్పష్టం చేశాడు. తన కెప్టెన్సీ తొలగింపుపై రోహిత్ ఎలాంటి ప్రత్యక్ష వ్యాఖ్యలు చేయకపోయినా, ఆయన మాటల్లో స్పష్టమైన ప్రశాంతత కనిపించింది. 2027 వరల్డ్ కప్‌లో ఆడాలనే సంకల్పం వ్యక్తం చేసిన రోహిత్, ఈ నిర్ణయాన్ని ధైర్యంగా స్వీకరించినట్లు తెలుస్తోంది.






## 'చికిరి చికిరి' వీడియో సాంగ్.. చరణ్ డ్యాన్స్, జాన్వీ గ్లామర్‌కి వావ్ అనాల్సిందే!




మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, జాన్వీ కపూర్ నటిస్తున్న 'పెద్ది' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' విడుదలైంది. ఈ పాటలో రామ్‌చరణ్ డ్యాన్స్, స్టెప్స్, ఎనర్జీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. జాన్వీ కపూర్ తన స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్‌తో పాటకు మరింత అందం జోడించింది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ పాటకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా, మోహిత్ చౌహాన్ స్వరం ప్రత్యేకమైన ఫీలింగ్ తీసుకువచ్చింది. బాలాజీ రాసిన లిరిక్స్ సింపుల్‌గా, కానీ మెలోడిక్‌గా వినిపిస్తున్నాయి. ఫస్ట్ సింగిల్ రిలీజ్‌తోనే సినిమాపై బజ్ మరింత పెరిగింది. రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా సానా బుచ్చిబాబు దర్శకత్వం తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'పెద్ది'. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ మూవీలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, 'మీర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మ, జగపతి బాబు వంటి స్టార్లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.. ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్ ఈ చిత్రంపై భారీ అంచనాలు పెంచేశాయి. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడికల్ విలేజ్ స్పోర్ట్స్ రివేంజ్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో రామ్ చరణ్ పూర్తిగా మాస్ లుక్‌లో కనిపిస్తున్నాడు. పొడవాటి జుట్టు, మందపాటి గడ్డం, బలమైన శరీరాకృతితో మైదానంలో క్రికెట్ బ్యాట్ పట్టుకుని చెర్రీ కనిపించే పోస్టర్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. తాజాగా 'పెద్ది' చిత్రానికి సంబంధించి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. 'చికిరి చికిరి' అంటూ సాగే ఈ పాటలో రామ్‌చరణ్ డ్యాన్స్, గ్రేస్, ఎనర్జీ నెక్స్ట్ లెవల్‌లో ఉన్నాయి. అలాగే జాన్వీ కపూర్ మరోసారి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. జానీ మాస్టర్ ఈ పాటకి కొరియోగ్రఫీ చేయగా ... ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సాంగ్ కంపోజ్ చేశారు. లిరిసిస్ట్ బాలాజీ రాసిన పాటని బాలీవుడ్ సింగర్ మోహిత్ చౌహాన్ ఆలపించారు. ప్రోమోలో రామ్ చరణ్ మంచి గ్రేస్ తో వేసిన డ్యాన్స్ చూసి సంబరపడిపోయిన ఫ్యాన్స్ ఇప్పుడు ఫుల్ వీడియో సాంగ్ రావడంతో సంబరాలు చేసుకుంటున్నారు. చరణ్ డ్యాన్స్, గ్రేస్ అదిరిపోయిందంటూ కామెంట్లు చేస్తున్నారు. కొద్దిరోజులుగా 'చికిరి చికిరి' అంటూ ఊరించిన 'పెద్ది' టీమ్ దాని అర్థమేంటో ప్రోమో రిలీజ్ సందర్భంగా వెల్లడించింది. డైరెక్టర్ బుచ్చిబాబు.. మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్‌కి సాంగ్ సిచ్యుయేషన్ వివరిస్తూ.. అలంకరణ అవసరంలేని ఆడపిల్లల్ని ముద్దుగా చికిరి అని పిలుస్తారని చెప్పారు. ఈ వీడియో కూడా బాగా వైరల్ అయింది. 'పెద్ది' చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న రిలీజ్ చేయనున్నారు. విడుదలకు ఇంకా ఐదు నెలల టైమ్ ఉన్నప్పటికీ మేకర్స్ ఇప్పటి నుంచే ప్రమోషన్లు షురూ చేసి హీటెక్కిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ ఆలస్యం అవుతోందని, అందువల్ల మార్చి నెలలో రిలీజ్ కావడం కష్టమేనంటూ పుకార్లు వచ్చిన నేపథ్యంలో వాటన్నటింటికీ చెక్ పెట్టేందుకే మేకర్స్ ఇలా చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి 'చికిరి చికిరి' సాంగ్ మెగా ఫ్యాన్స్‌కి ఫుల్ మీల్స్‌లా అనిపిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.

## నన్ను చూసి నువ్వు గర్వపడతావ్'... విజయ్ ట్వీట్‌కి రష్మిక క్యూట్ రిప్లయ్...



'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాపై హీరో విజయ్ దేవరకొండ ప్రశంసలు కురిపిస్తూ ట్వీట్ చేశాడు. "ఈ సినిమా బలమైనది, ఆలోచింపజేసే విషయం చెబుతుంది. ఇందులో ప్రతి ఒక్కరి నటన అద్భుతం. రేపటి నుంచి థియేటర్లలో చూసి అనుభవించండి" అంటూ గురువారం ప్రేమతో శుభాకాంక్షలు తెలిపాడు. దీనికి రష్మిక స్పందిస్తూ, "ఇది నెమ్మదిగా మనసులోకి దిగిపోయే సినిమా. నువ్వు ఈ ప్రయాణంలో మొదటి నుంచే పరోక్షంగా భాగస్వామివి. ఈసారి నేను చేసిన పనిపై నువ్వు గర్వపడతావని ఆశిస్తున్నాను" అంటూ హృదయపూర్వకంగా ట్వీట్ చేసింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో దీక్షిత్ శెట్టి, రష్మిక మందానా హీరో నటించిన ' ది గర్ల్‌ఫ్రెండ్ ' మూవీ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ మూవీని నిర్మించారు. ఎన్నో అంచనాల మధ్య శుక్రవారం రిలీజైన ఈ చిత్రానికి ఫస్ట్ షో నుంచే పాజిటివ్ రివ్యూలు వస్తున్నాయి. రష్మిక తన నటనతో అదరగొట్టేసిందని, రాహుల్ రవీంద్రన్ టేకింగ్‌తో మెస్మరైజ్ చేశాడని ప్రేక్షకులు అంటున్నారు. రష్మికకి ఇది కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ అని ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. చాలామంది సెలబ్రెటీలు కూడా 'ది గర్ల్‌ఫ్రెండ్' మూవీ అద్భుతంగా ఉందంటూ ట్వీట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రష్మిక బాయ్‌ఫ్రెండ్ విజయ్ దేవరకొండ ఓ ఆసక్తికరమైన ట్వీట్ చేశాడు. 'మీరు నిజంగా ఒక బలమైన సినిమా చేశారు. మనసులోని ఫీలింగ్, ఆలోచింపజేసే, కొంచెం కఠినంగా అర్థమయ్యే విషయం చెప్పారు. ఈ మూవీలో ప్రతి ఒక్కరి నటన చాలా అద్భుతంగా ఉంది. దర్శకుడు రాహుల్ రవీంద్రన్, రష్మిక, దీక్షిత్ శెట్టి, అను ఇమ్మాన్యుయేల్ కలిసి చేసిన ఈ ప్రయత్నం ప్రేక్షకులకి కచ్చితంగా ప్రేక్షకులకి నచ్చుతుంది. రేపటి నుంచి మనం అందరం దీన్ని థియేటర్లలో చూసే అవకాశం ఉంటుంది. సినిమా చూసి ఒకసారి ఆలోచించి చూడండి. నటీనటులు, టెక్నికల్ టీమ్‌కి ప్రేమతో నా హృదయపూర్వక శుభాకాంక్షలు 'అంటూ లవ్ సింబల్‌తో విషెస్ చెప్పాడు విజయ్ దేవరకొండ. దానికి రష్మిక క్యూట్‌గా స్పందిస్తూ.. ఇది నిజంగా బలంగా చెప్పిన కథ. చాలా ముఖ్యమైన విషయం. చూసిన తర్వాత ఒక్కసారిగా జీర్ణం అయ్యేది కాదు, మనసులో నెమ్మదిగా కలిసిపోయే సినిమా ఇది. ఇది నెమ్మదిగా మొదలై, దీర్ఘకాలం మనసులో మిగిలిపోయే భావోద్వేగం లాంటిది. ఈ సినిమా మొదలైనప్పటి నుంచి నువ్వు పరోక్షంగా ఇందులో భాగస్వామిగా ఉన్నావ్. నేను చేసిన పనిని చూసి ఈసారి నువ్వు గర్వపడతావని నిజంగానే ఆశిస్తున్నాను' అంటూ రష్మిక ట్వీట్ చేసింది. అయితే ఈ ట్వీట్‌లో ప్రతి లైన్‌కి రష్మిక లవ్ సింబల్స్‌తో ముంచెత్తడంపై నెటిజన్లు కొంటె కామెంట్లు చేస్తున్నారు. విజయ్ అన్నంటే రష్మిక వదినకి ఎంత ప్రేమో ఇలా చూపిస్తోంది, అన్ని లవ్ సింబల్స్ అంటే త్వరలోనే గుడ్‌న్యూస్ చెప్పడం ఖాయమేమో అంటూ సరదాగా కామెంట్లు పెడుతున్నారు. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' చిత్రం రిలీజ్ రోజున రష్మిక 'మనం హిట్టు కొట్టినం' అంటూ చేసిన ట్వీట్ వైరల్ అయిన సంగతి తెలిసిందే. దీంతో తాజాగా రష్మిక సినిమాని పొగుడుతూ విజయ్ ట్వీట్ చేయడంతో లెక్క సరిపోయిందని కొందరు అంటున్నారు. అయితే విజయ్ వరుస ఫ్లాపులతో ఢీలా పడిపోతుండగా రష్మిక మాత్రం టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు భారీ ప్రాజెక్టులు చేస్తూ వరుస బ్లాక్‌బస్టర్లు అందుకుంటోంది. ఈసారైనా విజయ్ హిట్టు కొట్టి రష్మికని మురిపిస్తే చూడాలనుకుంటున్నామని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at Crime Counter Office, Opp Parivarthana school, Narasaraopate Road, Sattenapalle, AP. 522403. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com